క్లుప్తంగా

అశ్వాపురం పీహెచ్‌సీలో ఏఎన్‌సీ క్లినిక్

అశ్వాపురం: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలోని తుమ్మలచెరువు సబ్‌సెంటర్‌కు చెందిన 30 మంది గర్భిణులను 102 అమ్మ ఒడి వాహనంలో మంగళవారం పీహెచ్‌సీకి తీసుకొచ్చి ఏఎన్‌సీ క్లినిక్ నిర్వహించారు. గర్భిణులకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన పోషకాహారం, సాధారణ ప్రసవం కావడానికి చేయాల్సిన వ్యాయామం, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారిని అమ్మ ఒడి వాహనంలో ఇంటికి చేర్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స క్రమం తప్పొద్దు

గుండాల: గ్రామాల్లో టీబీ, బీపీ, షుగర్ రోగులు క్రమం తప్పకుండా చికిత్స పొందుతూ.. మందులు వాడాలని వైద్యాధికారి మనీష్ రెడ్డి, సుదీప్‌లు సూచించారు. మంగళవారం శంభునిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోగులకు బీపీ, షుగర్లు రోగులకు స్పూటం టెస్టు, ఎక్సరేలు తీశారు. జ్వర పీడితులకు వైద్య పరీక్షలు చేశారు. మందులు అందించామన్నారు. కార్యక్రమంలో టీబీ టెక్నీషియన్ సునీల్, ప్రియాంక, జవ్వాజి అరుణకుమారి, భిక్షు, ఆశలు లక్ష్మి, వసంత సూరమ్మ, సమ్మక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలోని ప్రజలకు ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) ఆధ్వర్యంలో ఆస్పత్రి సూపరిటెండెంట్ రామకృష్ణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ మాట్లాడుతూ.. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ స్కానింగ్ సెంటర్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సరిహద్దు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, కేశ రవి, డేగల శంకర్, వైఎస్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ సూపర్‌వైజర్‌కు సన్మానం

మణుగూరుటౌన్: ఏరియాలో సూపర్‌వైజర్‌గా పనిచేసిన జాన్‌వెస్లీని ఏఐటీయూసీ ఇల్లెందు బ్రాంచ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సీఈఆర్ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లెందు బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. వెస్లీ సింగరేణి క్రీడా విభాగానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు ఆవుల నాగరాజు, ఇల్లెందు బ్రాంచ్ సభ్యులు నూనె శ్రీనివాస్, బానోత్ బాలాజీ, షబ్బీర్, రాకేశ్, ప్రవీణ్‌కుమార్, కామారజు, గూడూరు కృష్ణ, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వరరావు

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా ఈపీ ఫిట్టర్, నేషనల్ వాలీబాల్ ప్లేయర్ చేనిగరపు వెంకటేశ్వరరావును నియమిస్తూ ఏరియా యాజమాన్యం మంగళవారం ప్రకటించింది. వెంకటేశ్వరరావుకు ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.కృష్ణంరాజు, కార్యదర్శి గట్టయ్య, అబ్దుల్ రవూఫ్, సూరపాక రాములులు అభినందనలు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

మణుగూరురూరల్: మండలంలోని ఐలమ్మనగర్‌లో ఉన్న కనకదుర్గ సహిత పెద్దమ్మతల్లి దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి మహోత్సవ కరపత్రాలను ముద్రించగా.. మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాపర్తి శ్రీహరి, కొమరగిరి రమేష్‌కుమార్, కుమ్మరికుంట్ల సుధాకర్ పాల్గొన్నారు.

జాతీయ మహాసభకు నరాటి

ములకలపల్లి: ములకలపల్లికి చెందిన సీపీఐ నాయకుడు నరాటి ప్రసాద్‌కు పార్టీ జాతీయ మహాసభల్లో పాల్గొననున్నారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు కావొస్తున్న నేపథ్యంలో పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్‌లో 25 జాతీయ మహాసభ నిర్వహిస్తుండగా.. ప్రసాద్‌కు ఆహ్వానం అందింది.

ఆర్థిక సాయం

మణుగూరురూరల్: మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్ ప్రాంతానికి చెందిన మున్నూరుకాపు సంఘ సభ్యుడు గాండ్ల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా.. ఆయన దశదిన కర్మకు మణుగూరు మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం రూ.15వేల నగదును, 25కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల సురేష్, సభ్యులు లక్ష్మీశెట్టి ప్రసాద్, సుధా వెంకటేశ్వర్లు, మామిడిపల్లి ప్రసాద్, కోయ హనుమంతరావు, సచ్చు మార్కొండయ్య, బత్తిని రామచందర్, నాగేశ్వరరావు, ఊట్కూరి యశ్వంత్, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నేళ్లకు భవనాలు నిర్మిస్తారు?

- నిధులు లేక నిలిచిపోయిన అంగన్‌వాడీ సెంటర్ల నిర్మాణాలు
- అద్దె భవనాల్లోనే నిర్వహణ
- ఇరుకు గదులు, అసౌకర్యాలతో లబ్ధిదారుల ఇక్కట్లు


పూరి గుడిసెలో నిర్వహిస్తున్న బుర్రవేముల సెంటర్


అసంపూర్తిగా నిలిచిపోయిన అచ్యుతాపురం సెంటర్ భవనం

దుమ్ముగూడెం: మండలంలో మంజూరైన అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు ఏళ్లుగా కొనసాగుతున్నాయి. 2016–17లో మంజూరైన భవనాలలో 9 భవనాలు నేటికీ నిర్మాణంలోనే ఉన్నాయి. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి.

మండలంలో 135 సెంటర్లు..

మండలవ్యాప్తంగా 135 అంగన్‌వాడీ సెంటర్లు ఉంటే 89 కేంద్రాలకు మాత్రమే పక్కాభవనాలు ఉన్నాయి. ఇక 16 అంగన్‌వాడీ కేంద్రాలు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తుండగా.. మిగతా 28 కేంద్రాలు అద్దెభవనాల్లో అసౌకర్యాల నడుమ కొనసాగుతున్నాయి. మండలంలో అంగన్‌వాడీ సెంటర్లకు మూడేళ్ల లోపు చిన్నారులు 2,919 మంది, మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులు 2,567 మందితో పాటు గర్భిణులు 685, బాలింతలు 340మంది ఉన్నారు. కాగా, గ్రామీణ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో నిర్వహించే కేంద్రాలకు చుట్టూ ఖాళీస్థలం లేకపోవడం, గదులు ఇరుకుగా ఉండటంతో పిల్లలు ఎక్కువ సేపు గడపలేని పరిస్థితి కనిపిస్తోంది. ఇంకొన్ని భవనాల్లోనైతే తాగునీటి వసతి కూడా లేక టీచర్లు ఇబ్బంది పడుతూ నిర్వహణ చేపడుతున్నారు.

అసంపూర్తిగా వదిలేశారు..

మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణాల కోసం 2016–17లో అనుమతులు మంజూరయ్యాయి. అయితే, పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో బడ్జెట్ విడుదల కాకపోవడంతో అసంపూర్తిగా వదిలేశారు. ఉపాధి హామీ పథకం కింద నిర్మాణం చేపట్టిన భవనాల్లో ఎనిమిదింటిని మధ్యలో ఆపేశారు. ఆగిపోయిన భవనాల్లో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన కేశవపట్నం, పాత జిన్నెలగూడెం, కొత్త జిన్నెలగూడెం గుంపు, పాయం వారి గుంపు, కొమ్మనాపల్లి, సింగవరం కాలనీ, ఎస్.లక్ష్మీపురం, బొజ్జికుప్ప, వినాయకపురం సెంటర్లు ఉన్నాయి. వీటిలో స్లాబ్ లెవల్ వరకు వచ్చి ఆగినవి, ఫ్లోరింగ్, ప్లాస్టింగ్ లెవల్, బేస్‌మెంట్ స్థాయిలో ఆగిపోయిన భవనాలు ఉన్నాయి. ఈ దుస్థితి వల్ల మండలంలో దాదాపు 28 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాలు, అద్దెలేని భవనాల్లో కొనసాగుతున్నాయి.

నివేదికలు పంపించాం..



మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. అలాగే భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ దృష్టికి కూడా అసంపూర్తి భవనాల విషయాన్ని తీసుకెళ్లాం. అద్దె భవనాల్లో కొనసాగుతున్న సెంటర్లతో పాటు మధ్యలో నిలిచిపోయిన నిర్మాణ వివరాలను నివేదికలో పొందుపరిచాం.

– జ్యోతి, ఐసీడీఎస్ సీడీపీఓ

జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

భద్రాచలంటౌన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించే భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల పాఠశాల స్థాయి జోనల్ క్రీడలను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు పట్ల మక్కువ పెంచుకొని రాణించడంతో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ టి.రమ, బొల్ల వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, రాజా శ్రీనివాస్, సుజాత, రమేష్, రాంబాబు, పామర్తి శ్రీను, రాంబాబు, రజని తదితరులు పాల్గొన్నారు.


భద్రాచలంటౌన్: పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్, తదితరులు

సత్తా చాటిన విద్యార్థిని..

చర్ల: భద్రాచలంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ఖోఖో విభాగంలో చర్లలోని గురుదేవ్ విద్యాలయానికి చెందిన 8వ తరగతి విద్యార్థిని సీహెచ్.అన్విత అత్యంత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికయ్యింది. మంగళవారం సాయంత్రం చర్లలోని గురుదేవ్ విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పరిటాల రమణ, విద్యాలయ ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరి ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెదురు సేద్యంతో అధిక ఆదాయం

చంద్రుగొండ: వెదురు సేద్యంతో అధిక ఆదాయం పొందవచ్చని డీపీఎం సమ్మక్క రైతులకు సూచించారు. మండలపరిధిలోని తిప్పనపల్లి. పోకలగూడెం, బెండాలపాడు గ్రామాల్లో వెదురు సేద్యంపై మంగళవారం ఏర్పాటు చేసిన ఆవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పదిహేను కుంటల నుంచి ఎకరం విస్తీర్ణం వరకూ పెంచుకోవచ్చని, నాలుగేళ్ల నుంచి నలభై సంవత్సరాల వరకూ ఆదాయం గడించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం బొమ్మా శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్ అక్షయ్, సీసీలు నగేష్, రాజేందర్, మన్సూర్, గ్రామ దీపికలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో నీటిని తొలగించాలి


రాజీవ్‌గాంధీ నగర్‌లో కాల్వలను పరిశీలిస్తున్న మహిళా మండలి సభ్యులు

మణుగూరుటౌన్: మండలంలోని సమితిసింగారం పంచాయతీలోని రాజీవ్‌గాంధీనగర్‌లో ఉన్న ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లోడ్రెయినేజీ నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు రాజీవ్ గాంధీ నగర్‌లో పర్యటించి డ్రెయినేజీ నీరు నిల్వ ఉండి మురుగుతో ఇబ్బందులు పడుతున్న ప్రదేశాలను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. గత తహసీల్దార్ రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రభుత్వ భూమి అని స్వాధీనం చేసుకున్న ప్రదేశంలో ఇప్పుడు నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. ఇలా అడ్డగోలు నిర్మాణాలు చేపట్టడంతో వాన నీరు మురుగు నీరు కాల్వల్లోకి చేరి చెత్త పేరుకుపోతోందని అన్నారు. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దృష్టి సారించి నిర్మాణాలు నిలిపివేసి, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు పూనెం సరోజ, నాయకురాళ్లు షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, నాంపల్లి రమణ, దేరంగుల సుజాత, కన్నాపురం వసంత, సౌజన్య, శైలజ, ఒడిశా పార్వతి తదితరులు ఉన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి

వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల సమస్యలపై పలు చేస్తున్న చోట్ల సమ్మెలు మంగళవారం కొనసాగాయి. పలు పార్టీలు, సంఘాల నాయకులు సమ్మె శిబిరాలను సందర్శించారు. తమ మద్దతు తెలుపుతూ సమ్మెలో కాసేపు కూర్చున్నారు. మాట్లాడుతూ.. డైలీవేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ప్రతి నెలా మొదటి వారంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు తగ్గించే జీఓ నంబర్ 64ను రద్దు చేయాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


గుండాల: మద్దతు తెలుపుతున్న న్యూడెమోక్రసీ నాయకులు


దమ్మపేట: పార్కలగండిలోని ఆశ్రమ పాఠశాల కార్మికుల దీక్షలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా..


దుమ్ముగూడెం: రామచంద్రునిపేట సమ్మె శిబిరాన్ని సందర్శించిన సీఐటీయూ నాయకులు

నేటి నుంచి ‘స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్’

మణుగూరురూరల్: ప్రభుత్వం, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారుల సూచనల మేరకు ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ– సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ డాక్టర్ నిశాంత్‌రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంలో 17న (నేడు) గైనకాలజిస్ట్, 24న జనరల్ ఫిజిషియన్, 27న పీడియాట్రిషన్‌లు సేవలు అందిస్తారన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా మండలంలోని అన్ని సబ్ సెంటర్ల పరిధిలోని ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

సరిపడా అందించాలి

పినపాక: మండలంలో రైతులకు సరిపడా యూరియా అందించాలని సీపీఎం జిల్లా నాయకుడు నిమ్మల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలో యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని, రైతులు రోజుల తరబడి లైన్లో నిలబడే పరిస్థితి వచ్చిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వాలు రైతులే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

బ్యాగులు, స్టేషనరీ వితరణ


చిన్నారులకు బ్యాగులు అందజేస్తున్న దాతలు

ములకలపల్లి: మండలపరిధిలోని సాకివాగు, దమ్మపేట మండలంలోని పూసుకుంట, కట్కూరు గ్రామాల 100 వలస ఆదివాసీ కుటుంబాలకు ఎస్అండ్‌పీ గ్లోబల్, స్మైల్ ఆల్వేస్ సంస్థల ఆధ్వర్యంలో బ్యాగులు, నోటు పుస్తకాలు, నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. అదేవిధంగా పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రి బాక్సులు, హైజీన్ కిట్లు పంపిణీ చేశారు. మామిళ్లగూడెం శివారు గుత్తికోయ గుంపులో టార్పాలిన్లు, ప్లాస్టిక్ షీట్లు, బకెట్లు, దోమ తెరలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వాలంటీర్ వీక్ కార్యక్రమంలో భాగంగా దీనిని ఏర్పాటు చేయగా.. ఎస్అండ్‌పీ గ్లోబల్ సంస్థకు చెందిన 20 మంది సభ్యుల బృందం, స్మైల్ ఆల్వేస్ ఫౌండేషన్ డైరెక్టర్ సుధామనుడు, సైలస్ పాల్, కెవిన్, మడివి ఎలీసా తదితరులు పాల్గొన్నారు.

నాయకుల కోసమే బహిష్కరణ

మణుగూరుటౌన్: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏఐటీయూసీ నాయకుల గౌరవం కోసం స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించి.. కార్మికుల సమస్యల కోసం బహిష్కరించామని చెప్పడం నాయకత్వ లోపమేనని ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం పీవీకాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో బ్రాంచి కార్యదర్శి గట్టయ్య యాదవ్, అబ్దుల్ రవూఫ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. చాలా కాలం తర్వాత ఎండీ స్థాయి స్ట్రక్చర్ సమావేశం ఈ నెల 12న, అదే రోజు జేసీసీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని.. ఏఐటీయూసీ ఒత్తిడి వల్ల జేసీసీ సమావేశాన్ని 13కు వాయిదా వేసినట్లు వివరించారు. కనీసం చర్చలో పాల్గొని అభ్యంతరాలపై బైకాట్ చేయాల్సింది పోయి తమపై నిందలు వేయడం సరికాదన్నారు. సూరపాక రాములు, శ్రీనివాస్, రామారావు, మల్లికార్జున్, రామకృష్ణ, రాము, శామ్‌వర్మ, సుధాకర్, అనిల్, మల్లేశ్ యాదవ్, యాకయ్య పాల్గొన్నారు.

వసతులపై క్షేత్రస్థాయి పరిశీలన


చింతకుంట గ్రామంలో సమస్యలు తెలుసుకుంటున్న ఐటీడీఏ అధికారులు

బూర్గంపాడు: భద్రాచలం ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు వలస ఆదివాసీ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. బూర్గంపాడు మండలంలోని చింతకుంట, శ్రీరాంపురం ఎస్టీకాలనీలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు పర్యటించగా.. గ్రామాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సబ్‌సెంటర్, అంతర్గత రహదారులు, కరెంట్ సౌకర్యం, తాగునీరు లేవని, వెంటనే వాటిని అందించాలని స్థానికులు కోరారు. వినతులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ఐటీడీఏ పీఓకు సమర్పిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీఏ డీఈఈ మధుకర్, ఏఈ ప్రసాద్, మండల అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

పినపాక: సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మండల పరిధిలోనే బయ్యారం క్రాస్ రోడ్‌లో యువత, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. యువత ఫోన్లకు అలవాటు పడి సైబర్ నేరగాళ్లకు పాస్వర్డ్‌లు, ఓటీపీల తోపాటు, పర్సనల్ ఫోటోలు, వీడియోలు షేర్ చేయొద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పదంగా ఎవరైనా కంటబడిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్ణశాలలో ఉట్లు కొట్టే వేడుక


ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ సిబ్బంది, గ్రామ యువకులు

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి, శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, యదువంశస్తుల పెద్దలకు సత్కారం అనంతరం గ్రామ యువతను భాగస్వాములు చేస్తూ.. ఉట్లు కోట్టే కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని పర్ణశాల పురవీధుల గుండా తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ అనిల్ కుమార్,అర్చకులు కోటి విష్ణువర్ధనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకట ఆచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

అశ్వారావుపేటరూరల్: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ కొండరెడ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముర్ల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు చిప్పల కొమ్మిరెడ్డి, బొల్లు వెంకటేశ్వరరెడ్డి, దుర్గారెడ్డి, లచ్చిరెడ్డి, బాబురెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉమ్మల దుర్గారెడ్డి, యాట్ల లక్ష్మి పాల్గొన్నారు.

చర్ల: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ సంఘాల జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం చర్లలో ఆదివాసీ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీను, జేఏసీ వర్కింగ్‌ప్రెసిడెంట్ వాసం ముసలయ్య, నాయకులు పూనెం వరప్రసాద్, కనితి భాను ప్రకాశ్, ఇర్పా రాజు, పర్శిక సోమరాజు, గొంది లీలా ప్రసాద్, గొంది ముయ్యన్న, బీరబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు నడుమ యూరియా పంపిణీ


పోలీస్ బందోబస్తు నడుమ అందజేస్తున్న యూరియా బస్తాలు

బూర్గంపాడు: మండల కేంద్రం బూర్గంపాడులోని పీఏసీఎస్ గోదాం వద్ద మంగళవారం పోలీస్ బందోబస్తుతో యూరియాను రైతులకు విక్రయించారు. యూరియా సరఫరాలో తీవ్ర జాప్యంతో పంటల ఎదుగుదల లేకుండాపోతోంది. సోమవారం 250 బస్తాల యూరియా పీఏసీఎస్ గోదాం వచ్చింది. ఈ విషయం తెలిసిన రైతులు యూరియా కోసం పెద్దసంఖ్యలో క్యూ కట్టారు. దీంతో పీఏసీఎస్ అధికారులు యూరియా విక్రయాల సమయంలో గొడవలు జరగకుండా పోలీస్ బందోబస్తు కోరారు. పోలీసులు గోదాం వద్దకు వచ్చి రైతులను క్యూలో నిల్చోబెట్టి యూరియా విక్రయాలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల యూరియాను విక్రయించారు. కానీ పలువురు రైతులకు యూరియా దొరకలేదు.

పచ్చదనం పెంచాలి

ములకలపల్లి: ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపొందించడంపై దృష్టి సారించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు. మండలపరిధిలోని తిమ్మంపేట పాఠశాలలో ‘ఎకో క్లబ్ టీం’ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. పురవీధుల్లో ప్రదర్శన చేశారు. హెచ్ఎం శంకర్, గ్రామస్తులు వెంకటేశ్వరావు సునీల్, హరనాథ్, ఉపాధ్యాయులు నిర్మల, సురేశ్, ప్రశాంత్, ముత్తేశ్వర్ పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి కార్యాలయ ఆవరణలో మంగళవారం పేదలు, దివ్యాంగులు, వృద్ధులకు మంగళవారం బియ్యం పంపిణీ చేశారు. ఫౌండేషన్ సేవాసమితి ఫౌండర్ కొమ్మగిరి యశోద పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టాగా.. సుబ్బరాజు, వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, డాక్టర్ భాను ప్రసాద్, శ్రీనివాసరావు, వాల్మీకి, అలవాల రాజా పెరియార్, మేకల లత, కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, భూక్య కిషన్, మారం ఈశ్వర్ రెడ్డి, ఆళ్ల సత్యనారాయణ, కొప్పుల నాగమణి, జ్యోతి, రాణి, జాను, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యను పరిష్కరించండి


ఎమ్మెల్యేకు సమస్య వివరిస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: డ్రెయినేజీ నిర్మాణానికి రూ.21.6లక్షలు మంజూరైనప్పటికీ కొందరు వ్యక్తులు రోడ్డు ఆక్రమించడంతో పనులు నిలిచిపోయాయని, పనులు పునఃప్రారంభించాలని వినాయకనగర్ గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేను కలిసి సమస్య వివరించారు. అక్కడి ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి గోడ నిర్మాణం చేపట్టడం వల్ల పనులు మధ్యలో నిలిచిపోయాయని, తామంతా ఆ వ్యక్తికి సమస్య వివరించినప్పటికీ గోడ తీసివేసేందుకు అంగీకరించడంలేదని వివరించారు. పనులు పునరుద్ధరించి డ్రెయినేజీ నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు.

నాయీ బ్రాహ్మణుల దినోత్సవం


చర్ల: పతాకావిష్కరణలో నాయకులు

సాక్షినెట్‌వర్క్: ప్రపంచ క్షౌర వృత్తి దినోత్సవ సందర్భంగా మంగళవారం పలుచోట్ల నాయీ బ్రాహ్మణులు కార్యక్రమాలు నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం జెండాలను ఆవిష్కరించారు. వారి ఆరాధ్య దైవం దన్వంతరి స్వామి వారి చిత్రపటానికి పూల మాలలు వేశారు. నాయకులు మాట్లాడుతూ.. తమ వృత్తి తమ హక్కు అని, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

మొక్కలు నాటి.. సంరక్షించాలి

భద్రాచలంటౌన్: మానవ మనుగడకు అవసరమైన మొక్కలను నాటడంతో పాటు సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని భద్రాచలం ఆలయ ఈఓ కె.దామోదర్‌రావు అన్నారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుడారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు చిట్టె లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, యేగి సూర్యనారాయణ, పల్లింటి దేశప్ప, కామిశెట్టి కృష్ణార్జునరావు, గంగాధర వీరయ్య, సౌమ్య, వాణి రామ్, సంపత్, బీర్రు సుధాకర్, లైబ్రేరియన్ జానీ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాకబంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శంకర్ ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకోవడంతో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఏటీఏ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బట్టా నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, కొండయ్య, ఇర్పా వెంకటేశ్వర్లు, రమేష్, మల్లయ్య, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.